ఒక గంటసేపు కూడా కూర్చోలేము. ఇది ఎందులకనగా మనము గురువర్యులచే ఇదివరకే వుపయోగింపబడి యున్నందువలన మనము చేయదలచుకొన్న సమయములో మన సాధన చేయలేక పోతాము. అయితే సాధన చేయాలన్న మన మానసిక స్థితికి అది వర్తించదు. మనము ఒక నిర్ణీత కాలములో కూర్చోవాలి మరి నా వ్యక్తిగత అభిప్రాయము మేరకు అది సూర్యోదయమునకు ముందయి వుండాలి. సూర్యుడు వుదయించుటకు ముందే మన ప్రాత:కాలపు ధ్యానమును ముగించుకోవాలి. అది ఎన్నో విధాల అనుకూలమైయున్నది, ఎందుకంటే మనము "దశాదేశముల"ను గుర్తుకు తెచ్చుకొంటే, మొదటి ఆదేశములోనే సంధ్యాకాలము యొక్క ప్రాముఖ్యత, మరి ప్రాతః సంధ్య ఈ రెండింటిని గురించి పూజ్య బాబూజీ మహారాజ్ నొక్కి చెప్పియున్నారు. అది సాధనకు అత్యంత ఉత్తమమైన సమయమని ప్రతియొక్కరికి తెలుసు. సాయం సంధ్య విషయానికొస్తే, ఆధునిక మానవునకు ఆ సమయమును ఉపయోగించుకొనే అవకాశమే లేదు. చాలా సార్లు మనము ఇంటికి చేరేసరికి, అప్పటికే 8 లేదా 9 లేదా కొన్ని వేళలందు 10 గం. దాటి వుంటుంది. ఏ కొద్ది మందో, చాలా అదృష్టవంతులు సాయంకాలము 5గం. లేదా 5.30 గం.కు ఇంటికి చేరగలరని నేననుకొంటాను. నేనెల్లప్పుడు 5.30 గం.లకు ఇంటికి తిరిగివస్తాను. వ్యాపారవేత్తలు, పారిశ్రామిక కార్మికులు, 8 గం. లేదా 10 గం.లకు ఇంటికి చేరుతారు. పట్టణాలలో సైతము ఇది ఒక పెద్ద సమస్యయై కూర్చొన్నది.

నిన్ననే ఒక బొంబాయి అభ్యాసీ నాతో అన్నారు, ఆయన ఉదయం 7 గం.లకు ఇల్లు విడిస్తే రాత్రి 9 గం.లకు తిరిగి వస్తారట మరి ఆయన యింటికి పనిచేయు స్థలానికి వున్నటువంటి దూరము 20 మైళ్ళు. కావున నిర్మొహమాటంగా చెప్పాలంటే, సాయం సంధ్య మన చేతుల్లో లేదు, ఆధునిక మానవునికి దురదృష్టవశాత్తు, అది అందుబాటులో లేదు. కావున మనము ఉదయం శీఘ్రముగా నిద్ర లేవటానికి అన్ని విధములైన ప్రయత్నములు చేయాలి. మనము స్నానము చేస్తాము, దేహాన్ని, మనస్సును ఎంత శుభ్రముగా వుంచుకోవాలో అంత శుభ్రముగా వుంచుకోవటానికి ప్రయత్నిస్తాము. తరువాత మన సాధనను ప్రారంభిస్తాము. నేను పడకలోనే సాధన చేయనా, నేను అలా నోరు పుక్కిలించి సాధనను ప్రారంభించవచ్చునా లేదా నోరు శుభ్రపరచుకోకుండా చేయవచ్చునా, యివన్నీ పనికిరాని మాటలు మరియు బాధ్యతారహితమైనవి కూడాను. ఎవరైనా ఎప్పుడైనా ఒకసారి చేసిన యెడల అది పర్వాలేదు, అయితే ఎందరో అలాంటి అలవాట్లను ఎడతెరపి లేక కొనసాగిస్తూ ఆపై ఫిర్యాదు చేయటానికి తిరిగి వస్తారు. మనము గురువర్యులకు అటువంటి దురదృష్టకరమై నటువంటి పరిస్థితిని కల్పించకూడదు, ఎందుకంటే మనమందరము ఆ గురువర్యులతో అనుసంధానింపబడియున్నామని నేను మీ అందరికి రూఢిగా చెప్పగలను. కావున, ఒక మారు ఆ గురువర్యులతో అనుసంధానము కలిగి యున్నప్పుడు, మనచే ఏది చేయవలెనని నిర్దేశించబడియున్నదో ఆ పనిని

తప్పనిసరిగా చేయాలి మరి ఆయన మనకు సహకరించుటకు వీలుకల్పించాలి. లేనియెడల మన పనికూడా ఆయనే చేయవలసివస్తుంది, ఆ తర్వాత ఆయన పని ఆయనే చేయాల్సి వుంటుంది. సహజముగా గురువర్యులను ప్రేమించే పద్ధతి అది కాదు.

వేకువ జామున నిద్ర లేవడం మరి మన సాధన చేయడం అనేవి నిజానికి ధ్యానము యొక్క ప్రాథమిక సూత్రములన్నమాట, మరి సాక్షాత్కారముయొక్క ఆవశ్యకతను మనము ఎరిగియున్నచో మనము వీలైనంత నిజాయితీగాను మరి సరళముగాను వుండుటలోని ఆవశ్యకతను గుర్తించగలము. ఇది ఒక మారు జరిగినప్పుడు, మనము గురువర్యుల పట్ల పవిత్ర భావముతో, ఒక నమ్రతాభావముతో (an yielding attitude) మన ధ్యానాన్ని ప్రారంభిస్తాము అన్నమాట. ఈ నమ్రతాభావము “అభ్యాసీ పాత్ర” అను పుస్తకములో చోటు చేసుకోలేదు. మరి అక్కడ ఎందుకు లేదో నాకు తెలియదు. అది అభ్యాసీ చేయవలసిన అత్యంత ముఖ్యమైన పని అని నేను చెప్పగలను. అది అతని పాత్ర గురువర్యుల పట్ల సంపూర్ణ శరణాగతి భావమును మనము పెంపొందించుకోవాలి. చాలావరకు మనము గురువర్యులకు శరణాగతులమయ్యామని మనల్ని మనం సంతృప్తి పరచుకోవచ్చును. కాని నిజానికి మనము మన కోర్కెలకు వశమై, వాటిని గురువర్యులు తీర్చాలని ఆశిస్తున్నాము. గురువర్యుల సంకల్పము

ఎటువంటిదైనా సరే మనం అంగీకరించకుండా మన కోర్కెలు తీర్చబడాలని ఎదురుచూస్తాము. దీనిని మనము గురువర్యుల పట్ల శరణాగతి అని పిలుస్తాము. ఆ విధంగా నమ్రత అనునది మనము సాధించామనుకున్న ఆత్మ సమర్పణముకన్నా కొంత భిన్నమైనది. చాలామంది చెప్పుకునే ఆత్మ సమర్పణమన్నది గురువర్యుల పట్ల శరణాగతికాదు, వారికి వారే శరణుజొచ్చి యున్నారు. పైగా నా చేదు అనుభవమేమనగా గురువర్యులకు శరణుజొచ్చామని అనుకొనే వారెందరో అసాధారణమైన అహంకారముతో బాధపడుచున్నారు. గురువర్యులకు శరణుజొచ్చినంత మాత్రాన తామేదియో గొప్ప విషయమును సాధించినారనుకొంటారు. ఇది దురదృష్టకరమైన ఒక పరిస్థితి, అక్కడ మనోజాలము వ్యక్తితో పరాచికాలాడుకొంటుంది. అతడు ఆత్మసమర్పణ మనేది ఆత్మ చైతన్యమునే సమర్పించటాన్ని కోరుకొంటుందనే విషయాన్ని ఎరుగడు. ఎక్కడో ఈ రెండింటి మధ్యన అతడు చిక్కుకు పోతాడు. అతడు ఆత్మార్పణగావించానని అందుకే గురువర్యులే స్వయముగా తగిన చర్యకు పూనుకోవలసి వుంటుంది అని అనుకొంటాడు. కావున సాధనా బాధ్యతని గురువర్యులపై నెట్టడం అనేది ఈ ఆత్మసమర్పణమనెడి విచిత్ర ప్రవృత్తినుండి పుట్టుకొస్తుంది. అది సోమరితనపుటలవాట్లకు దారితీస్తుంది. అది అసాధారణ అహంకారము, మొండితనము మున్నగు వాటికి దారితీస్తుంది. మనం నిజంగా గురువర్యులను శరణుజొచ్చివున్నట్లయితే యివన్నీ మనకు వుద్భవించవు. మనం తెలుసుకోవలసిన ఒక చిన్న

విషయం ఏమిటంటే ప్రతిదీ గురువర్యులచే చేయబడుచున్నదని, మనం ఏదో ఒక తప్పు చేసినప్పుడు కూడా, అది గురువర్యులే చేశారని మనం చెబుతాము. నేను ఇటువంటి అభ్యాసులను కూడా చూశాను. వారు నిజాయితీగా దీనిని నమ్ముతారు, అదే దురదృష్టకరము. ఇది వారు తెలిసి చేయుచున్నారని కాదు. అటువంటి భావము ఉన్నత వ్యక్తులలో కూడ నేను గమనించాను. ఇవన్నీ ఎందుకు కలుగుతాయంటే వారు వారి సాధన చేయుట లేదు కనుక. ప్రగతి చెందిన వ్యక్తులు కూడ ప్రారంభకులు చేసే విధంగానే తమ సాధనను కొనసాగిస్తే, అక్కడ ఎటువంటి సమస్య వుండబోదు.

ఒక చోట ఆసక్తికరమైన ఒక ప్రశిక్షకుని విషయం నావద్దకు వచ్చింది. ధ్యాన పద్ధతిలో మనకు తెలిపినదేమిటంటే దివ్యజ్యోతి హృదయంలో వుందనుకొని 1/2 గంట లేదా 45 నిమిషాలు లేదా 1 గంట సేపు ధ్యానించాలని. మన పద్ధతిని పరిచయానికిగాను ఈ ప్రశిక్షకుడు ఇలా అనేవాడు "మీరు కూర్చోండి" ఆ తర్వాత బహుశః విచిత్రమైన కొన్ని సంకేతాలు చేసేవాడు. ఆ తరువాత "మీరు వెళ్ళవచ్చు" అనేవాడు. అతడు ఇదంతా ఒక నిమిషకాలంలో లేదా ఒక నిముషముకన్నా తక్కువ వ్యవధిలో మన పద్ధతిని పరిచయానికి గాను చేసేవాడు. ఆ తర్వాత రెండవ సిట్టింగు, మూడవ సిట్టింగు ఏవీ లేవు. నీకీ పద్ధతి ఎవరు నేర్పారని నేనతనిని అడిగినప్పుడు అతడు అన్నాడు "నీవు చెప్పునది ఇది చేయుట బొత్తిగా

తెలియని వారికి వర్తిస్తుంది. అయితే నాకు ఎలా చేయాలో తెలుసు కాబట్టి నేనలా చేసాను, అందులో తప్పేమీ లేదు". అతడు అజ్ఞానము వల్ల అలాచేస్తూ వచ్చాడన్న విషయం అతడు గ్రహించడము లేదు. అది వొక పద్ధతియని అతడు భావిస్తూ వచ్చాడు మరి తనపై తనకున్న విశ్వాసము లేదా అది ఒక చైతన్యము అని అతడు భావిస్తూ వచ్చాడు, అది నిజమై యుండవచ్చును. నాకు తెలిసినంతవరకు అతడు క్రమశిక్షణ కలిగియున్న వ్యక్తి, ఉన్నత నైతిక ప్రమాణాలు మరి నైతిక విలువలు అన్నీ అతనికి వుండినవి, అయితే ఇదియే అతని వద్దనున్న కష్టము.

ఈ సమస్య ఎచ్చటనుండి ఉత్పన్నమవుతున్నది అని నేనాలోచించి నప్పుడు, ఇది ఆత్మసమర్పణమునుండి వస్తున్నది. అతడు కొంత మేరకు గురువర్యులను శరణుజొచ్చానని అనుకొన్నాడు. గురువర్యులు దానిని ఇలా తేలికగా చేయగలరు పైగా నీవునూ రెప్పపాటులో చేయగలవని గురువర్యులు చెప్పియున్నారు కాబట్టి నా వంతు నేనూ చేస్తాను, తప్పేమి లేదు అని అతడు అనుకొన్నాడు. అయితే దురదృష్టకరమైన విషయమేమిటంటే పూజ్య బాబూజీ మహారాజ్ స్వయాన మనల్ని పరిచయం చేయటానికి గానూ 1/2 గంట సిట్టింగు యిచ్చేవారు. నా రెప్పపాటులో నిన్ను విముక్తుణ్ణి గావించగలనని లేదా ఆ శాశ్వతసత్వప్రాప్తి స్థితికి తీసుకుపోగలనని గురువర్యులు చెప్పియున్నప్పటికినీ, చాలా వరకు అన్ని సందర్భాలలో

ఆయన సిట్టింగ్‌కు 40 నుండి 45 నిముషములు వెచ్చించేవారు. నేను గురువర్యులతో గంటా పదిహేను నిముషములు సిట్టింగుకు కూర్చొన్నాను. అది ఎక్కువ సమయమని నేను భావించినాను. ఎందుకంటే అది ఒక గంటా 15 నిమిషములను మించి పోవుచుండినది. వ్యక్తిగత సిట్టింగులో అంత ఎక్కువ సమయము మనము ఎప్పుడూ వెచ్చించము. సగటున ఏ ప్రశిక్షకుడయినా 20 లేదా 35 నిముషాలు చేస్తారు, అయితే గురువర్యులు ఒక గంటా పదిహేను నిముషాలు లేదా అంతకన్నా ఎక్కువ సమయము సిట్టింగు కూడ యిచ్చేవారు. ఈ ప్రశిక్షకుడు ప్రజల్ని అలవోకగా మన పద్ధతిని పరిచయము చేయగలనని భావించాడు. ఎందుకంటే పూజ్య బాబూజీ మహారాజ్ గారు అతనిలో పనిచేస్తున్నాడు కాబట్టి తనలో కూడా అదే శక్తివుందని భావించాడు. ఇవన్నీ అతనిలోని విచిత్రమైన లోపాలు. కాబట్టి అతడు ప్రజల్ని అలా పరిచయం చేయవచ్చుననే ప్రయత్నము చేయాలనే స్థాయికి వచ్చాడు. వ్యక్తిగత సిట్టింగులలో సైతం అతడు అలాగే చేసేవాడులా కన్పిస్తుంది, 20 లేదా 30 మంది ఒకే సారి కూర్చొన్నా పర్వాలేదు అతని పనంతా 20 లేదా 30 నిముషాలు మాత్రమే.

ఇది ఆత్మసమర్పణ అను విషయానికి సంబంధించిన తికమక వలన కలుగుతుంది. నీవు శరణాగతి చెందియుండలేదు. ఆత్మ గురువర్యులకు సమర్పింపబడి యుండలేదు. అయితే నీవు నిన్నే శరణుజొచ్చియున్నావు.

కనుక ఆత్మసమర్పణ అంత తేలికయైనది కాదు. సాంప్రదాయపరంగా కూడా అది అంత తేలికైన విషయముగా అంగీకరింపబడి యుండలేదు. ఒక గతి, తరువాత ఒక ప్రపత్తి, అప్పుడు ఒక శరణాగతి, అలా ఎన్నో సిద్ధాంతాలు అక్కడవున్నాయి.

మనము వైష్ణవ సాహిత్యము చదివినప్పుడు, సిద్ధాంతాలపట్ల అనేక భేద భావాలుండటము గమనిస్తాము. ఒక దాసుడు ఒక శరణ్యుడి కన్నా బొత్తిగా భిన్నమైనవాడు. మరి ఆ తేడా ఏమిటో చాలా శ్రద్ధగా గమనించాలి. శరణ్యుడు కావటానికి దాసుడైతే చాలదు అలాంటి భేదాలున్నాయి. మౌలికంగా మనలో ప్రతివొక్కడూ దాసుడే. మన పూజావిధానములో చేరు ప్రతివ్యక్తి గురువర్యులను అంగీకరిస్తాడు కనుక దాసుడే. అక్కడ ఏవిధమైన సందేహములేదు. అయితే అది మనల్ని ఎక్కడికీ తీసుకెళ్ళదు, అయితే మనము సంపూర్ణంగా శరణాగతి పొందాలి. ఇక్కడ విద్య గురించిన ప్రశ్న ఒకటి వుదయిస్తుంది, ఒక స్పందన అన్నమాట. మనము ఉనికిని కలిగి వుండటములేదు అన్న స్థాయికి మనము ఎదిగినప్పుడు, మనము ప్రాణము అన్న స్థాయికి వస్తాము అదే ప్రాణస్య ప్రాణముగా మారుతుంది, ఆ స్థితిలో మనము పూర్తిగా శూన్యత్వమునకు చెందిన ఒక స్థితిలో వుంటాము, అప్పుడే దివ్యత్వము తన్నుతాను ప్రకటించుకొంటుంది. శిక్షకులు గురువర్యుల పనిని చేయవలసి వుంటుంది. మరి ఆ దివ్యచైతన్యము

విషయవాంఛలతో కూడిన ఇంద్రియములవైపు వెళ్ళకుండా ఆ దివ్యత్వము వైపే ప్రవహించేలా దారి మళ్ళించాలి. కావున ఈ ప్రాథమిక విషయాలను ఆచరించటానికి ప్రయత్నించటమనే సిద్ధాంతము మౌలికంగా గురువర్యులను గౌరవించటానికి ప్రయత్నము చేయుట లాంటిది.

మనము ధ్యానమునకు కూర్చొన్నప్పుడు మనమే ధ్యానిస్తున్నామని అనుకోరాదు. అందుకే మన విధానములోని ఆసనములో నిటారుగా వున్న భంగిమకన్నా కొద్దిగా వంగివున్న భంగిమ సూచించబడినది. దానికి కారణము నిటారుగావున్న భంగిమలో మనము గౌరవమును నిలుపుకొనుటకు ప్రయత్నిస్తాము. మనము మనంతట మనము వంగనక్కరలేదు. అప్పుడు స్వప్రయత్నముసైనా మనము ఆపుటకు ప్రయత్నిస్తాము. కొన్ని సమయాలలో ఆవిధంగా చేస్తే అది మనకి అందకుండ పోతుంది. ఈ రెండింటిని అటువుంచి అభ్యాసీ ఏమి అభ్యసించాలి? అన్నింటికన్నా ఒక వ్యక్తి అలవరచుకోవలసిన ముఖ్యమైన విషయమేమిటి? నన్నడిగితే, లక్ష్యము పట్ల సర్వదా ఎరుక కలిగివుండటమేనని అంటాను. మనము దేనికై ప్రయత్నిస్తున్నామో దానిపట్ల ఎరుకను కలిగివుండాలి. లక్ష్యము మనము పొందదగినదిగా మనము తెలుసుకోవాలి, అది మనకు దొరకుతున్నది మరి మనము దానివైపు పయనిస్తున్నాము. మనము చేయు పనులన్నియూ, మన

ఆలోచనలన్నియూ దానివైపే మొగ్గి వున్నాయి.  ఇది, బహుశః నేను చూచునంత వరకు ఎన్నో పద్ధతులలో చేయబడుతుంది.  నేను మన గురువర్యులు పూజ్య బాబూజీ మహారాజ్ గారిని వీలయినంతవరకు జ్ఞాపకము చేసుకుంటూవుంటాను. ఆయనకు చాలాదగ్గర వున్నప్పుడు మాత్రమే మనము ఆయన్ని గుర్తుపెట్టుకోగలము. లేకపోతే మనము ఆయన్ని గుర్తుపెట్టుకోలేము కూడ. అన్నివేళలందు మనదగు బలహీనతలు ఏమిటో తెలుసుకొందాము.  వాటిని ఆయన ముందు వుంచటానికి ప్రయత్నిస్తూ మరి ఇదే (బలహీనతే) మనల్ని ఆయన దగ్గరికి వెళ్ళనివ్వటము లేదనీ, మరి ఇదియే ఆయన్ని మన ద్వారా పనిచేయుటకు వీలు కల్పించటము లేదని ప్రార్థించాలి. ఆ దివ్యత్వమును మన వైపు పనిచేయకుండా ఆపునది ఏది? అది కేవలము మన స్వార్థము మాత్రమే. కేవలము మనపట్ల మనకుగల స్వలాభమే ఆ దివ్య మార్గములో ప్రతిబంధకముగానున్నది.  కావున ఆయన  ముందు  మన సమస్యలను వుంచుకుంటూపోతే మరియు ఆయన సలహాని పాటిస్తే ముఖ్యముగా గురువర్యులే ఈ ఆసక్తి కలిగివున్నారని అనుకొన్నప్పుడు మనము ఒక ధర్మకర్త సిద్ధాంతము వైపు చేరుకొంటాము, ఆ తర్వాత సతతస్మరణము అనబడుదానిలో స్థిరపడుతాము.

సతతస్మరణము దురదృష్టవశాత్తు అపార్థము చేసుకోబడినదని నేననుకొంటాను. అంటే పూజ్య బాబూజీ మహారాజ్ లేక శ్రీ రామచంద్రజీ మహారాజ్ గారి నామాన్ని పదే పదే అదేదో మంత్రంలా ఉచ్ఛరించటమని కాదు. మనం ఆయన నామాన్ని పదే పదే ఉచ్ఛరించినప్పుడు స్థూల్యము ఏర్పడుతుంది. అది ఏ శిక్షకునికైనా తీసివేయటానికి వీలుకానిదై పోతుంది. ఎందుకంటే ఈ స్థూల్యము ఒక విచిత్రమైన రకమునకు చెందినది. అది సహజముగా సూక్ష్మమైనది పైగా ఆ ప్రత్యేకమైన ఆలోచనలో అది గట్టిపడినందున దానిని ఏ మాత్రము తీసివేయుటకు ప్రశిక్షకునికి వీలుకాదు. ఎందుకంటే అతను సైతం దానిని కష్టమైనదనుకొంటాడు కనుక దానిని ఎలాగు తొలగించడు. పూజ్య బాబూజీ మహారాజ్ గారి పేరును పలుమార్లు ఉచ్ఛరించటంలో తప్పేమిటి. సాధారణంగా జరిగేదేమిటంటే ఈ ఆలోచన పలుమార్లు పునఃశ్చరణము గావింపబడినప్పుడు, ఒక వ్యక్తి ఆలోచన ద్వారా దానిపైపు మొగ్గటానికి ప్రయత్నిస్తుంటాడు. అతనికి కూడా అదే ప్రాముఖ్యత ఏర్పడుతుంది. అప్పుడు అతడు తొలగించు కోవాలంటే, ఎలా తొలగించుకో గలడు? తొలగించుకోవటానికి అతనికి ఎటువంటి కోరిక వుండదు, కావున అది అతి సూక్ష్మమైన స్థూల్యము క్రిందికి వస్తుంది. ఇవన్నీ పవిత్రమైన విషయాలు, స్థూల్యమైనదై నప్పటికీ ఒక పవిత్రమైన ఆలోచనగా పవిత్రమైనది, అయినప్పటికీ అది స్థూల్యమే. మనము తీసుకురావలసినది పూజ్య బాబూజీ మహారాజ్ చైతన్యమే గాని ఆయన ఆకారము కాదు. మనము ఖచ్చితముగా

తెలుసుకోవలసినది ఏమిటంటే మనము పూజ్య శ్రీ రామచంద్రజీ మహారాజ్ మూర్తిత్వములోనున్న దివ్యత్వమునకు పరికరములు మాత్రమే కాని ఆయన ఆశీస్సులకొరకే అర్రులు చాచే ప్రజలము కామని.

ఇప్పుడు, నాకున్న ఆత్మ విశ్వాసము అందరికి వుండాలి, దానికై నేను తప్పక ప్రార్థించాలనుకొంటాను మరి అలా ఎప్పటినుండో ప్రార్థిస్తున్నాను కూడా. అనగా నేను ధన్యుడనన్న భావన నాకు ఎల్లప్పుడూ వుంటూ వస్తోంది. ఇది నేను గర్వముతో చెబుతున్న విషయము కాదు. కారణము నాకు శ్రీ రామచంద్రజీ మహారాజ్ గారి కృప కలదు, అంటే నేను ఈ ప్రపంచములో అందరికన్నా అదృష్టవంతుడిని. ఇదే పరిస్థితి మీ అందరిదీను. మనకు ఆ దివ్యకృప కలదు. మనము దానిని అనుభూతి చెందుతున్నాము, మనము అనుభవిస్తున్నాము, మరి దానితో జీవిస్తున్నాము. కావున, ఈ దివ్యకృప అను విషయము సంపూర్ణంగా ఒక కొత్త పోకడ అనవచ్చును. ఇది ఏదో ఈ జన్మలో మనమేదో చేసి సాధించి దానిని పొందుటకు అర్హత పొందియుండలేదు. గురువర్యుల కృపను పొందుటయను స్థితిని ఎందరో గ్రహింపలేకున్నారు. ఆ ప్రశాంత భావన, ఆ సమత్వభావన, ఆ పవిత్ర ఆలోచన, మనదగువిషయాన్ని ఏమాత్రము గుర్తుచేసుకోలేని విధముగా, అంత మేరకు సంపూర్ణ లయత్వము చెందియున్న భావన దినములో కొన్ని క్షణాలు గాని కొన్ని నిముషాలు గాని మాత్రమే పొంది వుండవచ్చును.

ఇలాంటి స్థితి కేవలము ఒక్కనిముషమైనా అనుభవించాలని యుగయుగాలుగా ప్రతి ఋషి ప్రయత్నించియున్నాడు.

అలా కాక, మనము ఈ స్థితి ప్రతిరోజు కొద్ది నిముషాలపాటు పొందుచున్నాము. ఆ సమయంలో మనము ఆ దివ్య చైతన్యములో లయము చెందినట్లు అనుభూతి చెందుతాము. మీలో ఎవరైనా యోగముపై వ్రాయబడిన కొన్ని పుస్తకాలు చదివియుంటే, వారికి కొద్దిపాటి మెరుపులాంటి దర్శనము లభించటము దుర్లభముగా నుండినదని తెలిసియుండెడిది. అయితే దానిసే వారు సాక్షాత్కారమని పిలిచి యుండిరి. సాక్షాత్కారపు ఘడియలు రోజులో మనకు ఎన్నోమార్లు కలుగుతున్నాయి. కావున నిజానికి దానికి నేనర్హుడనని అనుకోవటం లేదు, మరి నా అదృష్టముకొలది అది నాకు దొరికినది. కావున, నేను వారి ఆశీర్వచనములను కోరను. అది నాకిదివరకే వున్నది. నావద్ద వున్న దానికై నేను వెదకపనిలేదు. అభ్యాసీలెందరో తమ వద్ద ఇదివరకే వున్నదానిని పదే పదే కోరుట అన్న తప్పిదమును చేస్తూ వుంటారు. మనము అలాంటి తప్పును చేయరాదు. దానిని నేను కృతఘ్నత అని అంటాను. మనకేది కావాలో ఆయన దానిని మనకిదివరకే ఇచ్చివున్నాడు. మరి మనము ఆయన వద్ద దేనిని పదే పదే ఆశిస్తున్నాము. మనము చేయవలసినదల్లా ఆయన పనిచేసేలా చూడటమే. ఆయన మనతో వున్నారన్న విషయము ఇప్పుడు బాగా తెలిసినదే.

అభ్యాసీగా నేను తప్పక చేయవలసినదేమిటి? నేను తప్పక చేయవలసినదల్లా ఆయన మాత్రమే తన్నుతాను ప్రకటించుకొనేలా చేయటం, అంతేకాని నన్నుకాదు. నా వక్ర పోకడలు కావు. నా జీవన విధానములు కావు. ఆయన మాత్రమే తనకు తానై మనలో ప్రకటించుకోవాలి. అప్పుడే సాధకుడు నిజానికి ఒక సిసలైన అభ్యాసీ పాత్ర నిర్వహిస్తున్నట్లు లెక్క.

ఒక నిజమైన అభ్యాసీ ఎలా వుండాలంటే, పూజ్య బాబూజీ మహారాజ్ గారే స్వయముగా అన్నట్లు, "ఒక అభ్యాసీని చూసినంత మాత్రాన, మీ గురువర్యులు ఎవరని ఎదుటి వ్యక్తి ప్రశ్నించాలి". ఇది ఎప్పుడు వీలవుతుందంటే ఎదుటి వ్యక్తులు మన జీవితాన్ని చూసి ప్రభావితులవ్వాలి, మరి మనలో వున్నది ఏమిటని ప్రశ్నించాలి. మనల్ని నడిపించే వ్యక్తి ఎవ్వరు? మరి ఆ వ్యక్తిని తెలుసుకోవాలి అని వారు అడగాలి. నేనేదో స్వచ్ఛముగా వుంటూ వస్తున్నానని కాదు, అయితే చాలా మంది నన్నడిగారు నిన్నిలా మాట్లాడనిచ్చేది ఏది? ఈ ధైర్యాన్ని నీవు కలిగి వుండేలా చేస్తున్నదేమిటి? నిన్ను ఎల్లప్పుడు ప్రశాంతంగా వుండేలా వుంచునది ఏమిటని? ప్రజలు నన్ను నిజమైన కోపములో చూసి యున్నప్పటికీ, వారు త్వరలో అసలు విషయము గ్రహించి, "అయ్యా, మాకు తెలుసు, మమ్మల్ని వ్యతిరేకించక పోయినా మీరు ఈ ప్రత్యేక సూత్రమును లేక ఆచరణను వ్యతిరేకిస్తున్నారని. మిమ్మల్ని ఇలా మాట్లాడజేసేది

ఏమిటి?" అని ఎందరో నన్ను ఆడిగారు, సీనియర్లు అడిగారు, జూనియర్లు సైతం అడిగారు.  నేనెప్పుడు ఇదంతా నా గురువర్యుల వలననే అని చెప్పుచున్నాను.  ఆ విధంగా నన్ను మాటలాడ చేయునది ఏమిటి?  నా గురువర్యులే.  నన్ను ధైర్యవంతుడి గానూ, సాహసవంతుడిగానూ చేయునది ఏమిటి?  అదియు నా గురువర్యులే.  నీవు నీ జీవన విధానము ద్వారా ఇతరులను దివ్యత్వము వైపు ఆలోచనను మళ్ళించే విధంగా మలచుకోవాలి అంతేకాని నీవైపు వారి ఆలోచనను త్రిప్పుకొనేలా కాదు, ఆ తప్పుచేయవద్దు. ఎవరైన నీకు ప్రాముఖ్యము ఇచ్చుగాక, ఒక వేళ ఎవరైన నీకు ప్రాముఖ్యము ఇవ్వటానికి ప్రయత్నిస్తే అతడు ఒక మూర్ఖుడని అతనితో చెప్పుము.  మరి దానిని గురించి పట్టించుకోవద్దు, ఎందుకంటే ఇలాంటిదేదో సంభవించవచ్చు ప్రతి అభ్యాసీలోనూ ఇది సహజ ప్రవృత్తి.  ఇటువంటి వారిని మనము ఎచ్చటనైనా చూడవచ్చును. ముఖ్యముగా వారు దీనిని ఆధ్యాత్మికముగా తతిమ్మావారి కంటే ఒక మెట్టు గొప్పవారమని అంటారు. "మీరందరూ పనికిరానివారు (అప్రయోజకులు), నేనొక్కడినే గురువర్యుల కృపను పొంది యున్నాను".  నిజమే, గర్వము అక్కడ వున్నది మరి మనకి కావలసినది అది కాదు.  నిన్న, బొంబాయి నుంచి వచ్చిన ఒక అభ్యాసిని కలిసాను. అతడెలా అనుభూతి చెందుతున్నాడని అడిగాను. తన కుటుంబ సభ్యులకన్నా తనేమాత్రము మెరుగ్గాలేనని అతడు చెప్పాడు.  వాళ్ళింట్లో ఇంకా వ్రతాలు మరియు పూజలు మొదలగునవి కొనసాగుతున్నాయని మరి

అతడొక్కడే ధ్యానము చేయుచున్నానని అతడు చెప్పాడు. నేనన్నాను “నేను నీతో ఏకీభవించను. వారు దేవుణ్ణి గురించి వారికి తోచిన విధముగా ఆలోచించి పూజిస్తున్నారు. నీవు నీకు తోచిన విధముగా ఆలోచిస్తున్నావు నీ సాధనద్వారా నీవు చాలా మంచి విషయాన్ని వారికి అందజేసిన వ్యక్తివి అయివుంటే, వారీ పాటికి నీ ప్రవర్తనను చూసి నిన్ను అనుసరించియుండేవారు. వారు నిన్ను అనుసరించటము లేదు అన్న వాస్తవమే నీలో ఏదో లోపమున్నదని తెలుపుతుంది.” ఇది అందరు అభ్యాసీలకు వర్తిస్తుంది, మరి దీనినిబట్టి వారిళ్ళలోని మనుష్యులను వారు అంచనా వేయగలరు. అంతేగాని సాధనా విధానముననుసరించటము లేదని భర్త భార్యను, భార్య భర్తను వేధించనక్కరలేదు. వారు అంగీకారానికి వచ్చే విధంగా మీరు సాధనచేస్తే చాలును. వారిని బలవంతపరచటములో అర్థములేదు. వారు భౌతిక ఒత్తిడి వల్లనో లేదా మానసిక అవసరాలవల్లో ధ్యానము చేయవచ్చు, ఇది ఎవరైనా చేయగలరు, అయితే అది ఏవిధంగాను సహాయకారికాదు. అలాంటి ఒక మార్పిడి నిరుపయోగము. అయితే, నీ ప్రవర్తన వలన, నీ ఉనికి మాత్రాన వారిలో ఒకింత ప్రశాంతత ఏర్పడినప్పుడు, అక్కడ ఏదో భిన్నత్వమున్నదని, అతడు విభిన్నమైన వ్యక్తియని తమకు తామే వారు అర్థంచేసికోగలరు. దానికి కొంతకాలము పట్టవచ్చును, అయితే కచ్చితముగా అది ఒక దృఢమైన మార్పు అనవచ్చును, అది ఒక వ్యక్తిని సాధనా విధానము ననుసరించమని బలవంతము చేయటం కన్నా

ఉత్తమమైనది.  కావున, అభ్యాసిపాత్ర ఇంకా యిలావుంటుంది.  అది తన ప్రవర్తన ద్వారా గురువర్యుల సందేశాన్ని నలుదిశలా వ్యాపింపజేయటమే. అంతే కాని నేను కాపాడబడినాను, నీవు కూడ కాపాడబడెదవు అని చెప్పటానికి ప్రయత్నిస్తూ కాదు.  ఇక అటు క్రైస్తవ మిషనరీలు, లేదా ఇస్లాం మిషనరీలని యింకా ఎన్నో మిషనరీలక్కడ వున్నారు.  వీరంతా మోక్షాన్ని (అనగా తాత్కాలిక జన్మరాహిత్యాన్ని) తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నారు. పూజ్య బాబూజీ మహారాజ్‌ను మనం అంగీకరించక పోతే, సాక్షాత్కారము లేదా తాత్కాలిక ముక్తి అన్న విషయం ప్రతి ఒక్కరికి కనుచూపు మేరలో వుండదు.  ప్రతి ఒక్కరూ ఆయన వద్దకు రావలసివుంది.  అది నిజము.  అదే నిజమని నేను భావిస్తున్నాను.  దానికి వేరే మార్గము లేదు, అయితే ఎన్నో పూజా విధానాలున్నాయి.

శ్రీ రామచంద్ర మిషన్ అనెడి ఒక్క మార్గమే పూజ్య బాబూజీ మహారాజ్ వద్దకు తీసుకెడుతుందని కాదు.  ఈ ఒక సంస్థయే ఆయన వద్దకు తీసుకెడుతుందని కాదు.  ఆయన వద్దకి వెళ్ళటానికి ఎన్నో దారులు వున్నాయి. ఆయన విశ్వానికే ఒక గురువర్యులు. వారు ఆధ్యాత్మిక గమ్యాలను నిర్ధారించుచున్నారు.  లౌకిక జీవనమునకు సంబంధించినంత వరకు నేను చెప్పగలిగినదేమిటంటే వారే మన జీవనమును నిర్ణయిస్తారని మనము నమ్మటానికి సిద్ధపడిన తదుపరి మనము మన సాధన

చేయవలసివుంటుంది.  అయితే, మొదటి విషయమేమిటంటే వారు మన ఆధ్యాత్మిక గమ్యాన్ని నిర్ణయిస్తారు.  మనము ఏదోవొక విధంగా ప్రజల్ని దివ్యత్వము పట్ల ఎరుక కలుగునట్లు చేయగలిగితే వారు తమంతట తామే దానివైపు మొగ్గుతారు.  కావున అభ్యాసి కొన్ని పనులు చేయవలసి వుంటుంది, అంటే ఎదుటి వ్యక్తిలో సద్భావాన్ని పెంచాలి, గురువర్యుల పట్ల భక్తి భావనను పెంచాలి.  ఇది మనము నిర్వహించ బోవు ముఖ్యమైన పాత్ర. మరి ఈ పాత్రలో మన సేవాపరత్వము నిండివున్నది కూడా;  ఎందుకంటే నేనిదివరకే చెప్పియున్నట్లు, గురువర్యుల ఆశీస్సులు మనతో ఇది వరకే వున్నాయి.  బదులుగా ఇప్పుడు ఆయన మనవద్దనుండి కొంత సేవను ఎదురుచూస్తున్నారు. అదేమిటంటే ఆయన సందేశాన్ని ఇతరులకు అందించటము. ఇది ఆయనకు అత్యంత ప్రీతికరమైన విషయము, ఎందుకంటే ఆయన ఏవైపునుంచి గూడా సహాయము వదులుకోదలచ లేదు. ప్రజలందరూ ఆ పద్ధతిని తెలుసుకోవాలి, ప్రజలందరూ లౌకిక జీవనము కన్నా మిన్నయైన ఆధ్యాత్మికతయొక్క ప్రాధాన్యతను తెలుసుకోవాలి.  కావున, ఈ సందేశాన్ని మన మంచి నడతద్వారా ఎదుటి వారికి మనము అందజేయగలిగితే, మనము ఏది చేయాలని ఎదురు చూడబడినామో అది చేసిన వారమవుతాము.  అదియే అభ్యాసి పాత్ర.  పూజ్య బాబూజీ మహారాజ్ గారు ఆ పుస్తకములో వైరాగ్యము మరియు కొన్ని ప్రాథమిక విషయాలు దాని తరువాత ధ్యాన విధానములు ముఖ్యముగా ప్రాతఃకాల ధ్యానమునకు

సంబంధించినది, సాయంకాలపు క్షాళనక్రియ మరి రాత్రి పరుండబోవు సమయమున చేయవలసిన ప్రార్థన వివరించారు. మన "రాజయోగసాధన' అనే పుస్తకములో మన స్థితిని మెరుగుపరుచుకోవటానికి కొన్ని పద్ధతులు తెలుపబడియున్నాయి.

ఎంతోమంది ధ్యానకాలములో తమకు వచ్చే నానావిధములైన ఆలోచనలను గురించి ఫిర్యాదు చేస్తూ వుంటారు. 'ఎ' మరియు 'బి' అను బిందువులపై ధ్యానమే వాటిని సరిచూసుకొంటుంది. కావున, ఎవరైనా అతనికి ధ్యానకాలములో వచ్చే ఆలోచనలను గురించి తప్పనిసరిగా ఫిర్యాదు చేయాలనుకొంటే వారు చేయవచ్చును. అవి అనేక విధములైన ఆలోచనలై వుండవచ్చును. నిజానికి మనస్సును వికలముచేయు ఆలోచనలై వుండవచ్చును. అవి మనల్ని బాధించకుంటే, వాటిని మనము ఖాతరు చేయనక్కరలేదు అని పూజ్య బాబూజీ మహారాజ్ గారే స్వయముగా చెబుతూవుండేవారు. మనల్ని బాధపెట్టనటువంటి ఆలోచనలను గురించి మనము కంగారు పడనక్కరలేదు. అవి అక్కడ వుంటాయి. ధ్యానము ముగిసిన పిమ్మట మనవద్ద అవి వుండవు. ధ్యానములోనే ఈ ఆలోచనలు మళ్ళీ మళ్ళీ వస్తున్నాయంటే అవి మనల్ని వెన్నాడుతున్నాయని అర్థము. అక్కడ రెండు విధములైన ఆలోచనలున్నాయి. కొన్ని మళ్ళీ మళ్ళీ వస్తూంటాయి. అవి మనస్సును విడిచిపెట్టవు, కొన్ని ఇటు అటు పోతూ

వుంటాయి. మొదట, మనమక్కడ పరిశీలించిన ధ్వని, తర్వాత మనమిప్పుడే విన్న ఆటో రిక్షా చప్పుడు, ఆపై ఎవరో మాటలాడుతూండటము, ఈ పిల్లవాడు మాటలాడుతున్నాడు. ఈ రకమైన ఆలోచనలు తేలిపోయే రకములన్నమాట. మనం వాటిని పట్టించుకోనవసరం లేదు. నేను మీతో మాటలాడునప్పుడు అది ఒక అంతరాయము కాదు. ఒక వేళ, అలాకాక నేను మీతో మాటలాడు నప్పుడు బయటనుండి ఒక అంతరాయమేర్పడి నన్ను మాటలాడ నివ్వదనుకొందాము, అప్పుడు మనము అంతరాయమేమిటి అని శ్రద్ధగా పరిశీలించాలి. కావున, మనకు ఏర్పడే ఆలోచనలను మనము పేరు పరచాలి. తేలిపోతూ వున్నటువంటి ఆలోచనలను మనము ఎక్కువగా పట్టించుకోరాదు, అయితే అవి మళ్ళీ మళ్ళీ వస్తూంటే, దానిని గురించి ఆందోళన పడవలసివుంటుంది. అప్పుడు అది ఎటువంటి ఆలోచన అని పరిశీలించాలి. దానికి అనుగుణంగా మనము ఈ పద్ధతులను వాడవలసి వుంటుంది. అవి 'ఎ' మరియు 'బి' బిందువులపై ఫలవంతంగా ధ్యానించట మన్నమాట. అప్పుడు ఈ సమస్య పరిష్కరించబడుతుంది. అలా వీలుకానప్పుడు, మనము మూడు బిందువుల జపము లేదా నాలుగు బిందువుల జపము ప్రశిక్షకుని సలహాననుసరించి చేయగలిగినప్పుడు ఆ సమస్య పరిష్కరించబడుతుంది. నాకు తెలిసినంతవరకు, దీనిని వినియోగించ నవసరము లేదు. ఎందుకంటే 'ఎ' మరియు 'బి' బిందువులపై ధ్యానించినంత మాత్రాన ధ్యానము ద్వారా గురువర్యులను శరణుజొచ్చిన వ్యక్తికి అది

చాలినంత ఫలితాన్నిస్తుంది. కావున అటువంటి సందర్భాలలో 3 బిందువులు లేదా 4 బిందువుల ధ్యానము అనవసరమనుకొంటాను. అయినప్పటికినీ అత్యవసరమనిపించినప్పుడు మనలోని వక్ర ప్రవృత్తులను వదలించుకోవటానికి మనము ఆ ధ్యానమును చేయవలసి వుంటుంది. అయినను, ఈ సమస్య "ఎ' బిందువు వద్ద ధ్యానించినప్పుడు పరిష్కరించబడుతుంది. కావున సంపూర్ణముగా అవి మన అదుపులో లేనప్పుడు మనము మన స్వాధీనము తప్పినప్పుడు, ఈ 3 లేదా 4 బిందువుల జపము చేయు నావశ్యకత ఏర్పడుతుంది. అప్పుడది ఎంతో ఫలదాయని అవుతుంది, నేను చూసిన ఒకటి లేదా రెండు సందర్భాలలో అవి ఎంతో ఫలప్రదమైయుండినవి.

నా వ్యక్తిగత అనుభూతి ఏమిటంటే గురువర్యులచే ఆశీర్వదించ బడుచున్న వారి భుజస్కందాలపై ఎక్కువ బాధ్యత మోపబడుతుంది. దానిని ఒప్పుకొన్నప్పుడు ఈ సందేశాన్ని యితరులకు అందించడానికి ప్రయత్నించటము అను బాధ్యత మొదలవుతుంది. ఒక వేళ ఇచ్చుట పాత్ర అంటూ వుంటే అదే ఒక అభ్యాసి నుండి ఆశించబడుతున్నది. భావితరాలకు మనము అపారమైన బాధ్యత వహించవలసివున్నది. ఒక చెడు నాగరికతకు అదియును భౌతిక వాదముపై ఆధారపడినటువంటిది, అహంకారము, అత్యాశ, ఈర్ష్య వీటిపై ఆధారపడునటువంటి నాగరికతకు , కలహము మరియు అన్యాయమైన పోటీపై ఆధారపడిన నాగరికతకు మనము బలి

అయ్యాము. దీనినుండి మానవాళి ఒక కొత్త నాగరికతకు నాంది పలకాలి. ఆ నాగరికతలో పరస్పర సహకారమే సారము, సేవాతత్పరత తప్పనిసరి, త్యాగమే సూత్రము. మీరు ఆ విధమైన నాగరికత దిశలో పయనించిన యెడల, ఆ భగవత్సామ్రాజ్యము స్థాపించబడుతుంది. శ్రీ రామచంద్రజీ మహారాజ్ గారు వాంఛించునది అట్టి నాగరికతనే. మనందరికీ ఆయన ఒక హెచ్చరిక ఇచ్చివున్నారు, "మీరు పూర్తిగా అనుసరించినయెడల నా వెనుక వున్నారు అట్లు కానిచో, నేనేమి చేయాలో నాకు తెలుసు. మరి ఎలాగో నేనది చేస్తాను". ఇప్పుడు ఆ పిలుపు మనకు చాలా స్పష్టముగా తెలియుచున్నది. మనము కర్మకాండలు, జాతి విభేదాలు, కుల విభేదాలు, మూఢాచారాలు ఇంత కాలము అనుసరిస్తున్నవి వదలిపెట్టాలి. ఎందుచేతనంటే ఇవి మనల్ని విడదీసాయి, మనల్ని యితరులనుండి దూరం చేసాయి.

మనము యదార్థమైన రీతిలో గురువర్యుల పవిత్రమైన పద్ధతిని తరువాత తరాలకు ఇచ్చినప్పుడల్లా కొంత తిరుగుబాటు వుంటూ వుండేది. మనము పూజ్య బాబూజీ మహారాజ్ గారి పద్ధతి యొక్క పవిత్రతను కాపాడవలసిన కారణమేమిటంటే అప్పుడే గురువర్యుల సందేశాన్ని పవిత్రముగా పలువురికి అందజేయాలన్న ఆకాంక్ష సాధ్యమయ్యేది.

అన్నీ మనవద్ద వుంటే, వేరొక మనిషి అవసరమును అర్థము చేసికొనవలసిన ఆవశ్యకత ఎక్కడ వున్నది? కావున దాని వెనుకనున్న ఆ

సిద్ధాంతము నేడు పూర్తిగా మరువబడినది. భౌతిక, వ్యక్తిగత ఆలోచనలవల్ల అది మరుగున పడినది. చివరికి వున్నదేమిటంటే ప్రతి మనిషి తనదగు స్వతంత్ర జీవనము గడుపుతున్నాడని మనము అర్థము చేసికొన ప్రయత్నిస్తాము. కానీ మనలో ప్రతిఒక్కరు ఐకమత్యముగా జీవించాలి, పరస్పర సహకారము అందించుకోవాలి. అందరూ ఈ విధముగా జీవించినప్పుడే అది దివ్యజీవనము అవుతుంది. మన దగ్గర కొద్దిగా ఏది వున్నప్పటికీ ఇతరులతో పంచుకోవాలి. అది బాధ అయినాసరే. ఒకవేళ అది మనకు బాధ ఏర్పడినప్పుడు మన అవసరము తీరలేదని చెప్పరాదు. గురువర్యులు మన అవసరాలను అర్థము చేసికొన్నారు. మన వద్ద ఏమాత్రము తక్కువ వున్నప్పటికినీ మనము పంచుకొంటాము. ఈ సిద్ధాంతము మరుగున పడినది. ముఖ్యంగా ఎందుచేతనంటే మన అవసరాలని సంపూర్ణముగా వ్యక్తిపరమైనవిగా భావించాము. అంతేకాని అవి ఇతరులతో పంచుకోదగినవిగా కాదు.

ఆ తరువాత మౌలిక విషయమేమిటో పరిశీలిద్దాము. కొందరు వ్యక్తులకు ఒక విధమైన సంగీతంలో అభిరుచి వుంటుంది. అలాగే ఒకవిధమైన నృత్యము లేదా కొన్ని రకములైన సాహిత్యము మరికొందరికి యిష్టముంటుంది. ఒకప్పుడు ఇంటిల్లిపాది, ఒక జాతికి చెందిన ప్రజలంతా కలిసి ఒకచోట కూర్చొనేవారు. ఆ తరువాత ఈ రోజు భరతనాట్యము

చూద్దాము రండి, మరి హరికథ లేదా హరిశ్చంద్ర ఉపన్యాసము విందాము రండి అని అనే వారు. అది ఏమైనప్పటికి, ప్రజలంతా కేవలము ఒక గుంపుగా కాక ఐకమత్యంగా వుండేవారు. అది కొందరి అవసరాలను అర్థము చేసికొని మూకుమ్మడిగా ప్రజల అవసరాలను పంచుకోవటమన్న మాట. అలాంటి ప్రాతిపదికపై సంపూర్ణముగా నిర్మించబడిన జీవన విధానము మనకు తెలిసినదే. అలాకాక ఆధునిక మానవుడంటాడు, నా టీవీ నా గదిలోనే వుండాలని, నీ టీవీ నీ గదిలోనే వుండనీ, మరియింకొకడు తన వి.సి.పి తన గదిలో వుండాలంటాడు. అలా కొనసాగుతూనే వుంటుంది. నీ అవసరాలు బొత్తిగా నిర్లక్ష్యము గావించబడినాయి. నీ అభిప్రాయముతో ఎవరికీ పనిలేదు. నీకు కావాలంటే తెచ్చుకో. నీవెందుకు కావాలను కొంటావు నన్ను తెలుసుకోనీ, దానిని వెదకుటకు నిన్ను ప్రోత్సహించేది ఏది? అలాంటి పద్ధతి అక్కడ లేదు. మనమెలా అప్పట్లో ఐకమత్యముగా వున్నామో మరిప్పుడెలా విడివడ్డామో పరిశీలిస్తే దీనికి కారణం ఈ భౌతిక సంఘము మాత్రమే అని తెలుస్తుంది. కనుక ఇప్పుడు ఏకత్వానికై ఆవశ్యకత ఏర్పడినది. ఇది ఆ దివ్యాకృతి, అది మన ఆకృతి కాదు. ఆ దివ్యత్వము మనల్ని కలిసికట్టుగా వుండమని కోరుతుంది. మనము మనలో దెబ్బలాడుకోవాలని ఆ దివ్యత్వము యీ విధముగా ప్రకటించుకోలేదు. ఆ దివ్యత్వము యీ సృష్టిలోని ప్రపంచ ప్రజలందరిని భిన్నత్వములో ఏకముగా జీవించమని కోరుతున్నది. భిన్నత్వములో ఏకత్వమనునది హిందూజీవన విధానము.

అదియే భారత జీవన విధానము. అది ఒక విలువగా ప్రకటించబడినది. అది ఆధ్యాత్మికతకు మూలము, ఆ విలువ నేడు మనకిక లేదు. అంటే దాని అర్థము మనము అది లేదని చెప్పుట కాదు, నేను నా అభిప్రాయమును తెలుపను అని చెప్పుట కాదు. నీవు, మరోవ్యక్తి ఇద్దరూ ఒకే వేదికపై మీ మీ అభిప్రాయాలను ప్రకటించుకోగలరు, మరి మీ ఇద్దరిమధ్య ఎటువంటి వైరము వుండనక్కరలేదు.

ఇది మన హృదయాలలో భగవంతుడు వున్నాడని గ్రహించినప్పుడు మాత్రమే వీలవుతుంది. అంతేకాదు ఇతరుల మధ్య నా మధ్య ఏకత్వముందని తెలుసుకొన్నప్పుడు, ఒకరొకరి మధ్య సంపూర్ణ గౌరవభావముండాలని గ్రహించినప్పుడు వీలవుతుంది. శ్రీ రామచంద్ర రాజయోగ విధానము అను పద్ధతికి ఏదైనా విలువంటూ వుంటే యీ సమైక్య జీవనవిధానమునందే కలదు, అదే దివ్యత్వము. ఇది వీలవుతుంది. మన పాత్ర అదే. అంటే నేనేదో నా ధ్యానము చేస్తున్నానని చెప్పుటకు ప్రయత్నించటం కాదు, నేనింట్లో కూర్చొంటాను, నేను మిమ్మల్నెవరిని లెక్కపెట్టను, 24 గంటలూ ధ్యానము చేస్తున్నాను. అది శ్రీ రామచంద్రజీ మహారాజ్ పిలుపు అని నేను అనుకోను. అది మరెవరి పిలుపో అయి వుండవచ్చు. ఆ పిలుపులో మనము మునిగివున్నట్లు అనుభూతి చెందవచ్చు కూడా. మరి దానిని గురించి సంతోషపడవచ్చు కూడా. అయితే అది పరిష్కారము కాదు, అది యితరులకు

మార్గము కాదు. ఇతరులకు మార్గము ఏదంటే మనమెంతవరకు కలసిమెలసి వుండగలము అన్నది. ఆ ప్రాథమిక జ్ఞానము పితృత్వముపట్ల లేనిదే మనము సహనమును పెంపొందించుకొనజాలము. ఆ దివ్యత్వము సర్వులకు పిత యైనప్పుడు ఆ పితృత్వము అనునది వీలవుతుంది. దీనిని గురించి పూజ్య బాబూజీ మహారాజ్ గారు ఒక దశాదేశములలో ప్రస్తావించి యున్నారు. వారన్నట్లు మనమందరము పుట్టుకొచ్చిన ఒకే ఆధారమును గురించి తెలుసుకొంటే, మరి దానినుండి వృద్ధిచెంది ఏకత్వమును అనుభూతి చెందుతూ దృఢముగా కలిసి పనిచేసి నట్లయితే మనము ధర్మకర్తలమన్న భావముతో పనిచేసినట్లయితే అప్పుడు స్త్రీపురుషులందరూ మనకు సోదరీసోదరులుగా కనిపిస్తారు. అప్పుడది మనకు సహజమవుతుంది. మనమలా ఒకరినొకరు సంబోధించినప్పుడు ప్రతివొక్కరికి భ్రాతృత్వపు విలువ ఏమిటో తెలిసినది. ప్రతియొక్కరు కనీసం మనందరం కలిసికట్టుగా పనిచేస్తే దాని విలువ ఏమిటో తెలియజేయటానికి ప్రయత్నిస్తున్నారు.

ఒక సహజత్వాన్ని, ఎవరోఒకరు మన సహాయాన్ని అర్థించినప్పుడు మనమేదో వారికి ఒక గొప్ప పవిత్ర కార్యము చేసినట్లు అనుకొంటాము. మరి అలా ప్రకటించటానికి ప్రయత్నిస్తాం కూడా. ఆయన అది శుద్ధ నిరర్థకమైన విషయమని దానిని అంగీకరించరు. ఇతరులకు ధనము లేక యితర బిక్ష పెట్టుట ఒక పెద్ద పవిత్ర కార్యము కాదు. అది అతని అసలు ధర్మము, ప్రతి

సోదరుడు చేయవలసినదే, ఎదుటి వ్యక్తి  బాధపడుతున్నప్పుడు మనము తప్పక సహాయము చేయవలసి వుంటుంది.  మనము అలా చేయటము ఎంతో మంచిది, దాని వలన మనకు పెద్ద పుణ్యము రాకపోవచ్చు.  అది పుణ్యమా అనునది ప్రశ్న కాదు.  వాస్తవానికి అది మన ధర్మానికి సంబంధించిన ప్రశ్న.  ఇతరులకు సేవచేసి అదేదో గొప్ప పవిత్ర కార్యము చేసినట్లు అనుకొనే వారిని చూసి పూజ్య బాబూజీ మహారాజ్ సిగ్గుచేటని అనుకొనేవారు.   అది మనము తప్పక చేయవలసిన విషయము, ఎందుచేతనంటే ప్రతియొక్కరు మన సోదరులే. ఈ విశిష్ట భావన మనలోకి ప్రవేశించాలంటే, మనమందరం ఒక్కటే, మనలోనున్నది ఒకరే అన్న విశిష్ట సత్యాన్ని సాక్షాత్కరించు కొన్నప్పుడు వీలవుతుంది.  అది మన హృదయంలోని దివ్యజ్యోతిపై ధ్యానించి సాధన చేసినప్పుడు వీలవుతుంది. ఇవన్నీ ఒకదానికొకటి ముడిపడియున్నాయి.  మానసికంగా మనము ఒకే ఆధారమునుండి వచ్చినాము అని అనుకొన్నంత మాత్రాన అది మనకు సహాకరించదు.  అది యితరులు తెలుసుకోవటానికి ఏమాత్రము సహాకరించదు.  అందరికీ అది బుద్ధిపరంగా తెలుసు.  అది ఎప్పుడు మనకు నిజము, సహజ మవుతుంది? దానిని మన హృదయములో అనుభూతి చెందినప్పుడు, ఆ సమానత్వమును మన హృదయంలో అనుభూతి చెందినప్పుడు, అప్పుడది మనకు సహజమవుతుంది. లేకున్నచో అది కృత్రిమమవుతుంది.   ప్రతి రాజకీయవేత్త దానిని గురించి మాట్లాడి

యున్నాడు,  ప్రతి మత సేవకుడు లేదా సాంఘిక సేవకుడు దానిని గురించి మాట్లాడి యున్నాడు.  అప్పుడందులో అనగా ఆ భావనలో కొత్తదన మేమున్నది, మరి ఆ భావనలో జీవించాలంటే మనము సాధన చేయాలి.

కేవలము సాధన చేయటమేకాదు, మన అస్థిత్వమును లేదా మన ప్రమేయమును పూర్తిగా లేదను భావన కావాలి.  నీ వునికి లేదా నీ అస్థిత్వలేమి గొప్ప విషయము కాదు.  ఇవి సార్థకము కావాలంటే గురువర్యుల సందేశము యితరులకు అందజేయాలి, ప్రేమను ప్రకటించాలి, ఆ ప్రేమ అందరికి దివ్య ప్రేమగా వుండాలి.  కాబట్టి మన పాత్ర చాలా క్లిష్టమయినది.  ముఖ్యంగా మనము పూజ్య బాబూజీ మహారాజ్ గారితో సంబంధము పెట్టుకొన్నాము కనుక మన పాత్ర చాల ఎక్కువ. పూజ్య బాబూజీ మహారాజ్ గారు మన హృదయములో ఉన్నారన్న విషయాన్ని తెలియని వారిని మనము తప్పు పట్టజాలము.  కానీ ఆయనతో సంబంధముందని తెలిసి ఆ విషయాన్ని ఇతరులతో పంచుకోని వారు ఒక విధమైన నిర్లక్ష్యమనే వ్యాధితో బాధపడుతున్నారని అర్థము.  ఒక వ్యక్తి బాధపడుతున్నట్లు తెలియ నప్పుడు అతనిని పరామర్శించక పోవటంలో తప్పులేదు, కాని అతడు బాధపడుతున్నట్లు తెలిసీ పట్టించుకోకపోవటము పెద్ద తప్పు.  కాబట్టి, మనందరం పూజ్య బాబూజీ మహారాజ్ గారి సందేశాన్ని మానవాళికి అందించటము అను కార్యములో ఏకమై

వున్నామనుకొంటున్నాను. ఆ దివ్య సందేశాన్ని ఇతరులకు అందించడానికి మనకు అధికారము లేదా అర్హత కావాలి. అందుకు సాధన చేయాలి. సాధన అనునది ఒక అభ్యాసము, అది గురువర్యులను యితరులకు తెలియజెప్పుటకై మనము చేయునది, అదే మన పాత్ర. దానిసే ఆయన మననుండి ఆశించునది, అదే మనము చేయవలసినది కూడ.

సూర్యుడు ఇదివరకే ఉదయించి నిర్విరామంగా పనిచేయు చున్నారు. ఆయనే షాజహాన్‌పూర్ నివాసి అయిన శ్రీ రామచంద్రజీ మహారాజ్. ఇది నా దృఢవిశ్వాసము. ఆయన వునికిని విస్తారముగా మనము అనుభవించగల్గుచున్నాము. నేనయినా మీరయినా స్పష్టముగా చెప్పునదదియే. 1983 క్రితం శ్రీ రామచంద్ర మిషనులో చేరని వారు లేదా యీ సాధనా విధానమును అవలంబించని వారు, ఆ తర్వాత చేరిన వారు కూడ ధన్యులే ఎందుకంటే వారికి ఆ సూర్యుడి పట్ల సందేహము లేదు. ఆ సూర్యుడు ఇదివరకే పుట్టియున్నాడు, కనబడుతున్నాడు, అనుభవములోకి వస్తున్నాడు. అంతకు మునుపు సంస్థలో చేరిన వారు ఈ సమస్యతో సతమతమయ్యే వారు. ఎందుకంటే వారు యింకా నిమ్నస్థాయిలో ఉండెడి వారు కనుక వారికి సందేహాలెన్నో వుండెడివి. ముఖ్యంగా ఆయనయేనా యీ సూర్యుడు అని. ఆయన బాహాటముగా నేనే ఆ వ్యక్తిని అని చెప్పినప్పటికీ యీ సందేహముండేది. ఈ నిర్వచనము ఋతవాణి (ఉద్గీత)లో

నున్నది.  నేను 1944 లో వెలుగులోకి వచ్చాను మరి ఆ వ్యక్తిని నేనని ఆయన చాలా బాహాటముగా చెప్పారు. ఆయన సాధారణముగా దానినిగురించి ప్రస్తావించేవారు కారు.  అయినప్పటికీ వ్రాత పూర్వకముగా తెలిపినప్పటికీ, వారి ఉనికిని  ధృవీకరించటానికి, ఎందుకంటే ధృవీకరణము అవసరము గాబట్టి ప్రయత్నించేవారు. ఏసుక్రీస్తు పునరుద్ధానము మరియు మహమ్మదు ప్రవక్త మళ్ళీ రావడమనేది బైబిలు మరియు ఖురానులోనూ వున్నట్లు చెప్పటానికి పూజ్య బాబూజీ మహారాజ్ ఆతురపడ్డారు. బాహ్యముగా తాను వచ్చినట్లు ఆయన ప్రకటించుకొనే కన్నా, ఆయన ఎన్నో విధాలుగా ఎన్నో పదాలలో చెప్పేవారు, ప్రత్యక్షముగా చెప్పేకన్నా అలా చెప్పేవారు.  అప్పట్లో పూజ్య ఈశ్వర్ సహాయ్ ఒక్కనికే పూజ్య బాబూజీ మహారాజ్ గారి గురించి బాగా తెలుసు.  ఇప్పుడు మనందరికీ తెలుసు.  నేను కోరేది మనందరం యీ ధృఢ నమ్మకాన్ని కలిగివుండాలి.  అది ఏమిటంటే ఆ విశిష్టవ్యక్తి ఆయనే, మరియు ఆయన మనకు అందుబాటులో వున్నారు.  ఈ విషయం మనందరము తెలిసికోవాలి.  కావున పూజ్య శ్రీ రామచంద్రజీ మహారాజ్ గారు అందించిన సందేశమును మనము మన జీవితకాలములో ఇతరులకు అందజేయటమే బృహత్ పాత్ర, అదే మనకంటూ వుండే పాత్ర.

* * *

# INSTITUTE OF SRI RAMCHANDRA CONSCIOUSNESS
# HYDERABAD, TELENGANA

## TRAINING PROGRAMME

Institute of Sri Ramchandra Consciousness, Hyderabad is conducting free Training Programme for those who are interested in Pranahuti Aided Meditation for consecutive two days on Second Saturday and Second Sunday of every month. The training programme will be conducted at “IMPERIENCE” training centre. Those who are interested may contact over telephone or log onto our website www.sriramchandra**.in** for registrations.

## IMPERENCE

**Centre for Research and Training in**
**Pranahuti Aided Meditation**

5th Floor, Laxmi Paza, Entrenchment Road,
East Marredpally, Secunderabad – 500 026
Ph: 040 – 27731223

**God is the subtlest being. Somehow if we become subtle as He is, it means union. In the Sahaj Marg system we try to grow subtle from the very beginning, and the teacher also tries for that. We only think of duty as worship which may bring us to a subtler state. We also, as I have said elsewhere, check artificial vibrations which are formed, and try to have Divine vibrations. In this system our whole attention is directed towards subtleness, and hence we discard according to *Yoga* those things which add grossness to the system. Thus the thing goes on and the time comes when grossness bids farewell and subtleness also loses its charm. What comes after it, is nothing short of what we want and which we are seeking. I earnestly pray that all of you may attain that conditionless condition.**

- **Pujya Shri Ramchandraji Maharaj**